వివరాలు 7లో

ప్రజావాణికి పెద్దపీట

- ఆన్‌లైన్‌లో అర్జీలను చూసుకునే అవకాశం
- 15 రోజుల్లో పరిష్కారం: కలెక్టర్ స్మిత

వివరాలు 7లో

ప్రజావాణికి పెద్దపీట

ంనగర్ పట్టణం, న్యూస్‌టుడే: కలెక్టరేట్ కిటకిటలాడింది. కలెక్టర్ వచ్చారు... తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశతో జిల్లా నలుమూలలా నుంచి తరలివచ్చిన ఫిర్యాదుదారులతో కలెక్టరేట్ కిక్కిరిసిపోయింది. గతంలో మందెన్నడులేని విధంగా సోమవారం 270 మంది విజ్ఞప్తులను జిల్లా కలెక్టర్ స్మితా సబర్వాల్ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30వరకు స్వీకరించారు. అంతకుముందు ఉదయం 10 గంటల నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్‌కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్ స్మిత సమస్యలను సావధానంగా విన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని ఆదేశించారు. గృహనిర్మాణ శాఖకు సంబంధించి ఓ ఎ.ఇ. సరిగా సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రజావాణి ఫిర్యాదులు, దరఖాస్తుల విషయమై సమీక్షించారు. గత సోమవారం 44 దరఖాస్తులు రాగా వాటిలో 10 దరఖాస్తులు పరిష్కారమయ్యాయని, మిగితావి పరిష్కరించాలని సూచించారు. ప్రజావిజ్ఞప్తులను ప్రజావాణి ద్వారా ఆన్‌లైన్‌లో ఉంచుతామన్నారు. 77 శాఖలకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఉంచాలని ఆదేశించారు. కాగా గతంలోలాగా కాకుండా సోమవారం వచ్చిన దరఖాస్తులను ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో శాఖల వారీగా పొందుపరిచి ఫిర్యాదుదారులకు రసీదులు ఇవ్వారు. ఇందుకోసం కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. దరఖాస్తుదారులకు సాయంత్రం ఆరు గంటల వరకు సిబ్బంది రసీదులు ఇస్తూ కనిపించారు.

వినతి పత్రం స్వీకరిస్తున్న కలెక్టర్ స్మిత

ప్రజలు తమ అర్జీలను పరిశీలించుకోవచ్చు

ప్రతి సోమవారం సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో అందచేసేదరఖాస్తులను ప్రజలు వెబ్ సైట్‌లో చూసుకోవచ్చని జిల్లా కలెక్టర్ స్మితా సబర్వాల్ ప్రకటించారు. దరఖాస్తు పరిష్కార స్థితిని వెబ్ సైట్‌లోకిలాగిన్ అయి ఈదిగువ తెలిపిన విధంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. వెబ్ సైట్: http://prajavani.ap.mic.in ఈవెబ్ సైట్‌లోకి వెళ్లి జిల్లా పేరు కింద కరీంనగర్‌ను సెలెక్ట్ చేయాలి. యూజర్ పేరు కింద guest అని, పాస్‌వర్డు కింద guest123 అని టైపు చేసి సబ్మిట్‌పై క్లిక్ చేయాలి. అలా సబ్మిట్ చేసిన అనంతరం వచ్చే డిస్‌ప్లేలలో 'మీ ఫిర్యాదు ఏ అధికారికి వెళ్లినది, దాని స్థితి తెలుసుకోండి' అనే దానిపై క్లిక్ చేయాలి. ఆవిధంగా క్లిక్ చేసిన తరువాత ఫిర్యాదు సంఖ్య అని వస్తుంది. అప్పుడు ఫిర్యాదు సంఖ్యను నమోదు చేసి సబ్మిట్‌పై క్లిక్ చేస్తే ఆదరఖాస్తు ఎవరికి వెళ్లింది, ఏస్థితిలో ఉన్నదనే సమాచారం ప్రజలు, ఫిర్యాదుదారులు తెలుసుకోవచ్చు

EENADU SMART DISPLAY Tuesday

నటులు, గాయకులకు శిక్షణ ప్రవేశ పరీక్షలు

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: నటన, గాత్ర రంగంలో ఉచిత ఆశ్రమ వేతనంతో కూడిన శిక్షణ నిమిత్తం సోమవారం ఫిలిం భవన్‌లో ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. కవి, దర్శకుడు, జనపదం కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దెంచనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఔత్సాహిక నటులు, గాయకులు, వాయిద్యకారులకు ఉచితంగా శిక్షణ ఇవ్వటంతో నెలకు కొంత పారితోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు అభ్యర్థులు రెండేళ్ల పాటు అంగీకార పత్రం ఇచ్చి శిక్షణ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వివిధ కళాసంస్థల కళాకారులు, ప్రతినిధులు పాల్గొని కళాకారుల ప్రదర్శనలు తిలకించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్షయింటు శ్రీమతి దీక్షొండ శారద, భర్త రాజేశం, ని॥ కరీంనగర్ గారు 1) శ్రీ వెన్నమనేని వెంకటేశ్వర్‌రావు, తండ్రి సత్యనారాయణరావు, ని॥ కరీంనగర్ గారి నుండి అతను గతంలో శ్రీమతి కోట విష్ణుప్రియ, భర్త మధుసూదన్‌రెడ్డి, ని॥ కరీంనగర్ గారి నుండి విక్రయ ఒప్పందం చేసుకున్నటువంటి వారియొక్క ప్లాటు నెం. 22 మిస్త్రీ 242 చ॥గ॥ రీగలగుట్టవర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెం. 233/ఈ లోని ప్లాటునకు పచ్చలు తూ॥ ప్లాటు నెం. 21, ని॥ ప్లాటు నెం. 23, ఉ॥ 30' రోడ్, ద॥ శ్రీ మెంగని నాగయ్య గారి స్థలం కల దానికి

NOTICE
IN THE COURT OF THE HON'BLE ADDL. DIST.